**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17-02-2021.**

## <u>శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న రౌడీ షీటర్ బెవరా రాంబాబు</u>

## <u>నగర బహిష్కరణ చేసిన పోలీస్ కమీషనర్ గారు.</u>

నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న రౌడీ షీటర్ బెవరా రాంబాబు నగరం నుండి బహిష్కరిస్తున్నట్లుగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ది.16.02.2021వ తేదీన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ, వాంబే కాలని, అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన బెవరా రాంబాబు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నగరం నుండి బహిష్కరించడం జరిగింది.

గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ రౌడీ షీటర్ అయిన బెవరా రాంబాబు పలు నేరాలకు సంబంధించి అరెస్టై జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తన నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన మరియు శాంతి భద్రతల సమస్యలు కలుగజేసే అవకాశం ఉన్నందున ఇతణ్ణి 6 నెలల పాటు నగరం నుండి బహిష్కరించడమైనది.

నగరంలో ఉన్న రౌడీ షీటర్లపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొని, వారిపై కేసు నమోదైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో రౌడీ షీటర్లు గాని, సస్పెక్ట్ షీటర్లు గాని సంఘంలో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి రౌడీ షీట్లు నమోదు చేయడం జరుగుతుందని తెలియపర్చారు.

--xx--